ప్రజాశక్తి

ఆదివారం 28 ఏప్రిల్ 2024 | 8 పేజీలు

కర్నూలు

నంద్యాల

పెద్దపాడులో ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థి గౌస్‌దేశాయి

బనగానపల్లె ఓటరు

ఆశీస్సులు ఎవరికో..?

- వైసిపి, టిడిపి పోటాపోటీ ప్రచారం - రంగంలోకి దిగిన కుటుంబసభ్యులు

బనగానపల్లె నియోజకవర్గంలో ఇరు పార్టీలకు చెందిన అభ్యర్థులు బరిలోకి దిగి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వైసిపి నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డిలు పోటీలో ఉన్నారు. వీరిద్దరి మధ్యే నియోజకవర్గంలో ప్రధాన పోటీ నెలకొంది. ఒకరిని మించి ఒకరు పోటీపడుతూ గెలిపే లక్ష్యంగా శక్తివంచన లేకుండా ప్రచారం నిర్వహిస్తున్నారు. వారికి తోడుగా కుటుంబ సభ్యులు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇరు పార్టీల నాయకులు ప్రజల అండదండల కోసం ఓటరు మహాశయులను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి గూటం పుల్లయ్య అలియాస్ బాలుయాదవ్ పోటీలో ఉన్నారు. ఎవరిని ఓటరు మహాశయులు గెలిపిస్తారో మే13 వరకు వేచి ఉండాల్సిందే.

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ.జనార్ధన్ రెడ్డి

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డి

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూటం పుల్లయ్య

ప్రజాశక్తి - బనగానపల్లె

నియోజకవర్గంలో మహిళా ఓటర్లు 1,21,531, పురుష ఓటర్లు 1,17,344, థర్డ్ జెండర్ 25 ఓట్లు ఉన్నాయి. మొత్తం నియోజకవర్గంలో 2,38,900 ఓట్లు ఉన్నాయి. నామినేషన్ల పర్వం ప్రారంభం కావడంతో ప్రధాన రాజకీయ పార్టీలు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నాయి. వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, టిడిపి అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. నువ్వా నేనా అనే విధంగా హోరా హోరిగా ప్రచారంలో దూసుకుపోతు న్నారు. వైసిపి తరపున వార్త 3లో

కబ్జాదారుల నుంచి

వడ్లోని వంకను కాపాడతాం

- సిపిఎం పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి డి.గౌస్ దేశాయి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలోని వడ్లోని వంకను రియల్టర్ల కబ్జా కోరల్లో నుంచి కాపాడుతానని సిపిఎం పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి డి గౌస్ దేశాయ్ అన్నారు. శనివారం ఆయన మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సొంతూరు పెద్దపాడు గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాన్ని పంచుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెదపాడు గ్రామం మున్సిపల్ కార్పొరేషన్‌లోకి కలిసి ఏళ్ల గడుస్తున్నా అక్కడ పరిస్థితి ఏమాత్రం మారలేదన్నారు. గ్రామ పరిధిలోని సామాజిక వనరుగా ఉన్న వడ్లోని వంక వార్త 3లో

ఉత్సాహంతో పనిచేయాలి

- ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించండి - ఎఐసిసి ఎన్నికల పరిశీలకుడు వి శంకర్

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

కార్యకర్తలు పార్టీకి పునాది లాంటి వారని కార్యకర్తలు లేనిది పార్టీ లేదని ఆశావహులు నిరుత్సాహ పడవద్దని తప్పకుండా న్యాయం జరుగుతుందని జాతీయ కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకుడు వి శంకర్ అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త ఉత్సాహంతో పనిచేసి ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం , సార్వత్రిక ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎఐసిసి పరిశీలకుడు శంకర్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ పార్టీలో అవకాశవాదులు పార్టీలు మారినా స్వచ్ఛమైన కార్యకర్తలు మాత్రం మిగిలారన్నారు. కార్యకర్తలు పార్టీ కోసం పనిచేస్తున్నారన్నారు. అలాంటి వారికి పార్టీలో సముచిత స్థానం తప్పకుండా ఉంటుందని కార్యకర్తలకు భరోసా నిచ్చారు. పార్టీ కోసం పని చేసిన వారు టికెట్ల విషయంలో ఎవరైనా ప్రయత్నాలు చేసుకోవచ్చని అందరికీ అవకాశం లభిస్తుందన్నారు. ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తప్పకుండా కలవాలని రెండు మూడు రోజుల్లో తప్పకుండా నియోజకవర్గంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసుకుని అందరినీ కలుపుకొని సమిష్టిగా పనిచేయాలని సూచించారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో బూత్ కమిటీలు అసంపూర్తిగా ఉన్నాయని బూత్ కమిటీలు తప్పకుండా రెండు మూడు రోజుల్లో పూర్తిచేసి జిల్లా కార్యాలయాని కి అందజేయాలన్నారు. డిసిసి అధ్యక్షులు కె.బాబురావు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు అధిష్టానం ఆదేశాలకు కట్టుబడి పని చేయాలని అలాంటప్పుడే పార్టీలో క్రమశిక్షణ పెరుగుతుందని సీనియర్లకు పార్టీలో వార్త 3లో

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ జి.సృజన

రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి

- కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ సిబ్బందికి సంబంధించి రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఆన్‌లైన్‌సాఫ్ట్‌వేర్‌లో పూర్తి చేసినట్లు కర్నూలు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జనరల్ అబ్జర్వర్లు జాఫర్, మీర్ తారీఖ్ ఆలీ ల సమక్షంలో పోలింగ్ సిబ్బందికి సంబంధించిన రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించి, అసెంబ్లీ నియోజక వర్గాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించారు. కలెక్టర్ మాట్లాడుతూ మ్యాన్‌పవర్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి 120 శాతం బఫర్‌తో సిబ్బందిని కేటాయించి, మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తిచేసి, సంబంధిత పోలింగ్ సిబ్బందికి అపాయింట్మెంట్ లెటర్‌లు ఇవ్వడంతో పాటు శిక్షణ తరగతులు కూడా నిర్వహించిందని కలెక్టర్ జనరల్ అబ్జర్వర్లకు వివరించారు. పోలింగ్ నిర్వహణకు కేటాయించిన సిబ్బందిలో కొంతమంది మినహాయింపులు కోరుతూ దరఖాస్తు చేసుకున్నార న్నారు. వారికి మెడికల్ క్యాంపులను నిర్వహించి జెన్యూన్‌గా ఉన్న కేసులకు మినహాయింపు ఇచ్చిన తర్వాత 114 నుండి 116 శాతం బఫర్‌కు చేరుకుందని తెలిపారు.. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అంగన్వాడీ వర్కర్స్‌ను ఒపిఒలుగా నియమిస్తూ వారిని రిజర్వులో వార్త 3లో

వైసిపి మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తోంది : టిజి భరత్

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

వైసిపి మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తోందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టిజి భరత్ పేర్కొన్నారు. మౌర్య ఇన్‌లోని పరిణయ హాలులో జరిగిన ఎస్.పి-95 గ్రూప్ సభ్యుల ఆత్మీయ సమావేశంలో టిజి భరత్ పాల్గొన్నారు. ఎస్‌పి-95 గ్రూప్ సభ్యులు రానున్న ఎన్నికల్లో టిజి భరత్‌కు మద్దతు తెలుపుతామని ప్రకటించారు. అనంతరం గ్రూప్ సభ్యులను ఉద్దేశించి టి.జి భరత్ మాట్లాడారు. గత ఎన్నికల్లో ముస్లిం, క్రిస్టియన్ అని కుల, మతాల పేర్లు చెప్పి గెలిచిన వైసిపి మరోసారి అదే దారిలో గెలవాలని చూస్తోందన్నారు. ఈ ఐదేళ్లలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు వైసిపిని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ప్రజలంతా తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారని ఆయన తెలిపారు. ఐదేళ్లలో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. ఉద్యోగ అవకాశాలు లేక యువత అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెప్పుకోదగ్గ ఒక్క పరిశ్రమ కూడా రాష్ట్రానికి రాలేదన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. కంపెనీలు రాష్ట్రానికి తీసుకొచ్చి కొత్త ఉద్యోగాలు సృష్టిస్తామని చెప్పారు. ఐదేళ్లలో కర్నూల్లో అర్హులకు సంక్షేమ పథకాలు అందలేదన్నారు. అభివృద్ధి సైతం ఏమీ లేదన్నారు. ఇక చేసేదేం లేక వైసిపీ ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థిని మార్చేసిందన్నారు. తాము 40 ఏళ్లుగా కర్నూలు ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు అవకాశం ఇస్తే పెద్ద ఎత్తున

సమావేశంలో మాట్లాడుతున్న టిజి.భరత్

అభివృద్ధి చేస్తామన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే తనలాంటి సరైన వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని.. కర్నూలులో తనను గెలిపించి అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంసి ఆదేప్ప, నాగరాజు, బి.శ్రీనివాసులు ఎల్ల కృష్ణుడు, శ్రీను, నాగన్న ఎస్పీ-95 గ్రూప్ సభ్యులు , టిడిపి నగర ఎస్సీ సెల్ నాయకులు శివ, ఏసన్న, కర్ణ, దినేష్ మహిళా నాయకురాలు శారదమ్మ, నాయకులు విక్రమ్ సింగ్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

అధునాతన కెమెరాలతో నిఘా బృందాల పర్యవేక్షణ

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని జిల్లా స్థాయి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందానికి , 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన 68 ఎఫ్ఎస్‌టి బృందాల వాహనములకు అత్యాధునికమైన పిటిజడ్ కెమెరాలను ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సృజన తెలిపారు. సదరు పిటిజడ్ కెమెరాలు ఫ్లయింగ్ స్క్వాడ్ బృంద వాహనాలకు ఏర్పాటు చేయటం ద్వారా సదరు వాహనాలు ప్రయాణిస్తున్న ప్రదేశాలకు సంబంధించి నిరంతర ప్రత్యక్ష వీడియో కవరేజు చేయుటకు అలాగే డిస్ట్రిక్ట్ కంట్రోల్ రూమ్ నుండి సదరు ఎఫ్ఎస్‌టి బృందాల పనితీరు విధానాన్ని పర్యవేక్షించుటకు అవకాశం ఉందన్నారు. పిటిజడ్ కెమెరాల ఏర్పాటు వలన ఏదైనా ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా సమావేశ నిర్వాహకాలకు, ఓటర్లకు డబ్బు, మద్యం లాంటి ప్రలోభాలకు గురిచేసి వారి పట్ల ప్రతి బంధకంగా పనిచేసి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు దోహదం చేస్తుందని ఎన్నికల అధికారి తెలిపారు.

ప్రచారంలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కేంద్ర ఎన్నికల కమిషన్ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన , 137-కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి భార్గవ్ తేజ అదేశాల మేరకు, శనివారం కర్నూలు జొహరాపురం చుట్టుపక్కల ప్రాంతంలో స్వీప్ ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజలను ఓటు హక్కు వినియోగం పట్ల జాగృతపరుస్తూ ఈ ర్యాలీ, 248 నుండి 258 వరకు నంబర్లు గల పోలింగ్ కేంద్రాల పరిధిలోని ప్రాంతాల్లో నిర్వహించారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ మే 13న జరుగబోయే ఎన్నికలో పార్లమెంటుకు , అసెంబ్లీకు తమ ఓటును తప్పకుండా వినియోగించుకోవాలని, అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఆవశ్యకతను తెలియజేస్తూ, జొహరాపురం అంబేద్కర్ స్కూల్ గ్రౌండ్ నందు విన్నూతంగా ముగ్గుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఆర్‌పిలు, పొదుపు మహిళా గ్రూపు సభ్యులు, సోషల్ డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్ డాక్టర్ పెంచలయ్య, సి ఓసంబంధిత బిఎల్‌ఒలు, ఆర్‌పిలు, పొదుపు మహిళా గ్రూపు సభ్యులు, స్వీప్ కార్యకర్తలు, కళాజాత సిబ్బంది పాల్గొన్నారు.

42 రోజుల లోపు చిన్నారుల ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలి

డిఎంహెచ్ఒ డాక్టర్ వై ప్రవీణ్ కుమార్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ప్రతి ఇంటికి తిరిగి 0 నుంచి 42 రోజులలోపు చిన్నారులను గుర్తించి వారి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై.ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యలయంలో ఆశా హెచిబిఎస్‌సి డ్రగ్ కిట్‌లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై ప్రవీణ్ కుమార్ ఆశాలకు అందజేశారు. డిఎంహెచ్ఒ మాట్లాడుతూ ఈ డ్రగ్ కిట్‌లలో ఆమోక్సలిన్ సిరప్-5, ఒఆర్ఎస్-5, జింక్ సిరప్-5, పారసిటిమల్ సిరప్-5, పారసిటిమల్ డ్రాప్స్-5, టాటిల్స్ వుంటాయని తెలిపారు. ఈ డ్రగ్ కిట్ లను ప్రతి ఒక్క ఆశా తన వద్ద వుంచుకొని హెచ్ఐబిఎసిసి విసిట్ (హెూం టేస్డ్ న్యూ బోర్న్ కేరే 0 నుండి 42 రోజుల పిల్లలను గృహ సందర్శన చేసి గుర్తించాలన్నారు. వారిలో ఏమైన ప్రమాదపు లక్షణాలు వున్న పిల్లలను గుర్తించి వారిని మెడికల్ ఆఫీసర్ వద్దకు రెఫర్ చేయాలి అన్నారు. అలాగే పిల్లలకు అవసరం అయిన ఈ డ్రగ్స్ ని మెడికల్ ఆఫీసర్ సూచన మేరకు ఇవ్వాలని సూచించారు. ఆశాలు, ఎఎన్ఎంలు హెచ్‌బిఎస్‌సి, హెచ్‌బివైసి సందర్శనకు వెళ్లినపుడు హెచ్ఐబిఎస్సీ, హెబివైసి కిట్లను ఉపయోగించి పిల్లల పెరుగుదల పరిశీలించి వారి ఆరోగ్య వివరాలను అడిగి ఆ వివరాలు అన్నింటిని ఈ ఆశా నందు సబ్మిట్

మెడికల్ కిట్ అందజేస్తున్న డిఎంహెచ్ఒ డాక్టర్ వై ప్రవీణ్ కుమార్

చేయాలన్నారు. గృహ సందర్శనలో నవ జాతా శిశువు కొరకు తీసుకోవాల్సిన జాగ్రతలు, ప్రమాదపు లక్షణాలు , అన్నీ విషయాలను తల్లులకు తెలియజేసి పిల్లలను జాగ్రతగా చూసుకోవాలని తెలుపుతూ పిల్లలకు అందించాల్సిన టీకాలు తెలియజేసి తప్పకుండా వేయించాలని తెలిపారు. డిపిహెచ్ఎన్ ఇందిరా, డిసిఎం ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ కుతుబుద్దీన్ , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

'శ్యాంబాబును గెలిపించుకుంటాం'

ప్రజాశక్తి-మద్దికేర

పత్తికొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెయి శ్యాం బాబును గెలిపించుకుంటామని కర్నూలు టిడిపి పార్లమెంటరీ కార్యదర్శి గూడూరు ధనంజయుడు అన్నారు. మండల కేంద్రమైన మద్దికేర లో శనివారం ఇంచార్జ్ దివాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. స్థానిక టిడిపి ఆఫీసులో సమావేశం నిర్వహించారు. ఇన్‌ఛార్జి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేసిన అరాచక పాలనను ఇంటికి సాగనంపాలన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు, సాగినీటి తాగునీటి ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు ఎక్కడా జరగలేదన్నారు. నిత్యవసర వస్తువులు ఆర్‌టిసి చార్జీలు,విద్యుత్ చార్జీలు, ఎన్నోసార్లు పెంచి ప్రజల నడ్డి విరిచారన్నారు. అవసరం లేని పథకాలు పెట్టి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్నారు. తెలుగు దేశం ప్రభుత్వంలో పరిశ్రమలు తాగునీటి ప్రాజెక్టులు, విద్య వైద్యం, రైతు రుణమాఫీ ఇన్పుట్ సబ్సిడీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెటామన్నారు. రాష్ట్రం అభివద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలకు సూచించారు. వచ్చే ఎన్నికల్లో పత్తికొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేయి శ్యామ్ బాబు గెలుపునకు ప్రతి టిడిపి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజన్న యాదవ్, మండల కన్వీనర్ శివప్రసాద్, గడ్డం రామాంజనేయులు, విటోబ, బాష, పాల్గొన్నారు

10 లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఆర్‌డిటి ఉచిత విద్య

ప్రజాశక్తి-తుగ్గలి

2024 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఆర్‌డిటి ఉచిత విద్య ఇచ్చేందుకు అర్హత పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఆర్‌డిటి సిఒ రామాంజనేయులు తెలిపారు. రామాంజనేయులు శనివారం మాట్లాడుతూ మార్చి 2024లో పదవ తరగతిలో పాసైన విద్యార్థులు ఆర్‌డిటి సెట్-2024 కు అప్లయ్ చేసుకోవటానికి సంస్థ అవకాశం కల్పించిందన్నారు. స్టేట్ సిలబస్ వారు 500 ఆపైన మార్కులు వచ్చిన వారు , సెంట్రల్ సిలబస్ విద్యార్థులు 420 ఆపైన మార్కులు వచ్చిన వారు ఆర్‌డిటి సెట్‌కు మే 4 లోపు వాళ్ళ ఏరియా ఆర్‌డిటి ఆఫీస్‌కు వచ్చి అప్లయ్ చేసుకోవాలన్నారు. దరఖాస్తు ఫారంతో పాటు టెన్త్ క్లాస్ మార్క్స్ కార్డ్, హాల్ టికెట్, విద్యార్థి ఆధార్ కార్డ్, తండ్రి ఆధార్ కార్డు, తల్లి ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్ రేషన్ కార్డ్ ,కులం, ఆదాయం సర్టిఫికెట్ ,4 పాస్ ఫోటోలు సమర్పించాలన్నారు. విద్యార్థి వారి పేరెంట్ ఒక్కరు తప్పక రావాల్సి ఉంటుందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి పిల్లలు ఏ పాఠశాలలో చదివినా అర్హులన్నారు. ఇతరలు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉంటేనే అర్హులన్నారు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పిల్లలు ఇందుకు అర్హులని, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఇందుకు అర్హులు కారని తెలిపారు. పరీక్ష మే 19న ఉంటుందన్నారు. ఇంకా వివరాల కోసం సెల్ నెంబర్ 8142564628 కి ఫోన్ చేయాలని తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల యజమానులకు జరిమానా...

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ-ఆదోని రోడ్డు మార్గంలో శనివారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల యాజమానులకు రూ.30,000 జరిమానా విధించినట్లు పత్తికొండ సెబ్ ఎస్ఐ కార్తీక్ పేర్కొన్నారు. అనుమతి లేకుండా ఎలాంటి కార్యక్రమాలకు పాల్పడినా చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు.

బాధితుల పక్షాన పోరాడేవాడే కవి

మహేశ్వరయ్య 3వ వర్ధంతి సభలో వక్తలు

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్

సమాజాన్ని మార్చగలిగే ఆయుధమే కవిత్వమని, కవి బాధితుల పక్షాన కలంపోరు చేయాలని వక్తలు అన్నారు. నగరంలోని లలితకళాసమితిలో శనివారం ఉదయం సాహితీస్రవంతి నాయకులు ఎస్. మహేశ్వరయ్య మూడవ వర్ధంతి సభ నిర్వహించారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఆవుల చక్రపాణి యాదవ్ సభాధ్యక్షతన సభ నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు మాట్లాడుతూ కవిగా,రచయితగా వ్యాసకర్తగా మహేశ్వరయ్య ఎనలేని సాహిత్యసేవ చేశాడన్నారు. ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు సంఘం సిద్ధంగా వుందన్నారు. ప్రస్థానం జిల్లా కన్వీనర్ డి.అయ్యన్న మాట్లాడుతూ బాధితుల పక్షాన పీడితుల పక్షాన నిలబడి మహేశ్వరయ్య రచనలు చేశాడన్నారు. జిల్లా గౌరవాధ్యక్షులు ఎంపి.బసవరాజు మాట్లాడుతూ అంకితభావం గల ఉపాధ్యాయుడుగా కవిగా మహేశ్వరయ్య సేవలు అనిర్వచనీయమన్నారు. పదికాలాలు రచనలతో అలరించాల్సిన అక్షర సూరీడు మహేశ్వరుడని సభాధ్యక్షులు కొనియాడారు. సాహితీస్రవంతి

మహేశ్వరయ్యకు నివాళి అర్పిస్తున్న అతిథులు

రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ మాట్లాడుతూ ప్రతి ఏడాది మహేశ్వరయ్య పేరుతో పురస్కారమివ్వడం గొప్ప విషయమని నిఖార్సైన కవిత్వాన్ని కథలను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. సభను సాహితీస్రవంతి నాయకులు డి.పార్వతయ్య ప్రారంభించారు. సభ ప్రారంభానికి ముందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు.

వడ్లోని వంకను కాపాడతాం

మొదటి పేజీ తరువాయి...

కొంతమంది రియల్టర్లు స్థానిక ప్రజా ప్రతినిధుల అండదండలతో ఆక్రమించారన్నారు. తద్వారా వర్షం వచ్చిన ప్రతిసారి పొంగి పొర్లి దళితుల ఇళ్లలోకి వరద నీరు ముంచెత్తుతుందన్నారు. నిత్యం దళితుల పక్షమంటూ కోతలు కోసే ప్రభుత్వం, అధికార పార్టీ నాయకులు దీనికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే ఈ ఆక్రమణపై ఏమాత్రం నోరు మెదపకపోవడం కబ్జాదారులకు ఎమ్మెల్యే వంత పాడుతున్నారన్న అనుమానం బలపడుతుందన్నారు. గ్రామం నుంచి ఏకంగా డిప్యూటీ మేయర్ ఎన్నికైనా గుక్కెడు మంచినీటికి ప్రజలు నోచుకోలేకపోతున్నారని తెలిపారు. మంచినీటి కోసం ప్రజలు బిందెలు పట్టుకొని వందల మీటర్లు, వంతుల కోసం గంటల తరబడి బారులు తీరాల్సి వస్తోందని అన్నారు. అధికార పార్టీకి ఓట్లు వేసి గెలిపించడమే ప్రజలు చేసుకున్న పాపమా అని ప్రశ్నించారు?. నిత్యం స్వచ్ఛభారత్ పేరుతో ఊదరగొట్టే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నాయని అన్నారు. గ్రామంలో కనీసం మహిళల మరుగుదొడ్లు నిర్మించలేకపోవడం దారుణం అన్నారు. ఉన్న మరుగుదొడ్లను కూల్చివేసి కొత్త మరుగుదొడ్లను నిర్మించకుండా మహిళల ఆత్మ గౌరవాన్ని మంటగలుగుతున్నారన్నారు. ఇది మహిళల పట్ల ప్రభుత్వానికి ఉన్న గౌరవం అని ఎద్దేవా చేశారు. అవినీతి అక్రమదారులను ఓడించాలన్నారు. తనను గెలిపిస్తే రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆక్రమణ నుండి వడ్లోని వంకను కాపాడతానని, వంకకు రక్షణ గోడ నిర్మిస్తామని అన్నారు. పెద్దపాడులో మంచినీటి సమస్యను పరిష్కరిస్తూ ప్రతిరోజు ఫిల్టర్ వాటర్ అందిస్తామన్నారు. పెద్దపాడులో కూల్చివేసిన మహిళల మరుగుదొడ్లను నిర్మిస్తామన్నారు. పెద్దపాడులో యువతకు దామోదర సంజీవయ్య పేరుతో అధ్యయన కేంద్రాన్ని నిర్మిస్తామని చెప్పారు. పెద్దపాడులో రోడ్లు, డ్రైనేజీ కాలువలు, పారిశుధ్య సమస్యను పరిష్కరిస్తామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, పార్టీ నగర కార్యదర్శి టి.రాముడు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎమ్.డి.ఆనంద్ బాబు, ఎన్.అలివేలమ్మ, కె.అరుణ, సి.గురుశేఖర్. డి.లక్ష్మన్న, సిపిఐ నాయకులు శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు కె.ప్రభాకర్, సి.చలపతి, షరీఫ్ ,అబ్దుల్ దేశాయ్, శేషాద్రి , రశీద, జయమ్మ, పెద్దపాడు వార్డు నాయకులు కె.మద్దిలేటి, గోపి, నాగరాజు, పరశురాముడు, జయన్న, మద్దిలేటి, షేక్షావలి, చక్రపాణి, ప్రజానాట్యమండలి కళాకారులు హమాలి, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

వైసిపి పాలనలో గడపగడపకు సంక్షేమం

- వైసిపి నాయకులు బుట్టా ప్రతుల్

ప్రజాశక్తి - గోనెగండ్ల

వైసిపి పాలనలో గడపగడపకు సంక్షేమ పథకాలు అందాయని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక తనయుడు బుట్టా ప్రతుల్ తెలిపారు. శనివారం గోనెగండ్లలోని వైసిపి నాయకులతో కలిసి వివిధ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, అందిస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యేగా తన తల్లి బుట్టా రేణుకను, ఎంపీగా బివై.రామయ్యను గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసిపిని గెలిపించాలని తెలిపారు. వైసిపి నాయకులు బందే నవాజ్, మన్సూర్, దొరబాబు నాయుడు, మురళీ నాయుడు, రవికుమార్ నాయుడు పాల్గొన్నారు.

వీరభద్ర గౌడ్‌ను ఆదరించండి

- టిడిపి మండల ఇన్‌ఛార్జ్ గోవింద గౌడ్

ప్రజాశక్తి - హొళగుంద

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్‌ను ఆదరించాలని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తారని టిడిపి మండల ఇన్‌ఛార్జ్ ఈ.గోవింద గౌడ్ తెలిపారు. శనివారం హొళగుందలోని 1వ వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్రం దివాలా తీస్తుందని తెలిపారు. రౌడీయిజం, దౌర్జన్యాలు పెరిగిపోతాయన్నారు. ప్రజలు స్వేచ్ఛగా, సురక్షితంగా జీవించాలంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అకౌంట్‌లో జమ చేస్తున్నామని బటన్ నొక్కి రెండు నెలలు గడుస్తున్నా నేటికీ ఏ ఒక్కరికీ జమ కాలేదని విమర్శించారు. ఇలాంటి ముఖ్యమంత్రి అవసరమా అని ప్రశ్నించారు. టిడిపి అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని తెలిపారు. టిడిపి మాజీ కన్వీనర్ కోనేరు దుర్గయ్య, మైనారిటీ సంఘం నాయకులు ఆదాం, నాయకులు బి.రాముడు, ఎర్రిస్వామి, రాజన్న, లక్ష్మన్న, మల్లయ్య, సూరన్న పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఉత్సాహంతో పనిచేయాలి

మొదటి పేజీ తరువాయి...

తప్పకుండా సముచిత స్థానం ఉంటుందని అభిప్రాయపడ్డారు. అనంతరం కర్నూలు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పిజి రాం పుల్లయ్య యాదవ్ మాట్లాడుతూ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులు ప్రచారంలో కార్యకర్తలను నాయకులను కలుపుకొని ప్రచారాలు నిర్వహించాలన్నారు. వారి సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించి ప్రచారంలో ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాల మ్యానిఫెస్టోను వివరించాలన్నారు. సిపిఎం, సిపిఐ అభ్యర్థులు పోటీ చేసే చోట పరస్పరం ఓటు సేరింగ్ అయ్యేలా చూడాలన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్ బాబు కాంగ్రెస్ అభ్యర్థులు కోడుమూరు పి.మురళీకృష్ణ, కర్నూలు షేక్ జిలానిబాష, ఎమ్మిగనూరు ఎం. కాశీంవలి, ఆదోని ఆలూరు ఎ. నవీన్ కిషోర్, జి.రమేష్ యాదవ్, మంత్రాలయం పిఎస్ మురళీకృష్ణరాజు, డిసిసి గౌరవ అధ్యక్షులు ఉండవల్లి వెంకటయ్య, స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ పిజి. నరసింహులు యాదవ్, జిల్లా కాంగ్రెస్ ప్రణాళిక కమిటీ చైర్మన్ ఎస్ రామస్వామి. డిసిసి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం, డిసిసి ఉపాధ్యక్షులు బి.బతుకన్న షేక్ రియాజుద్దీన్ కె. వెంకటరెడ్డి, ఎవినాయుడు, దిలీప్ దోకా, డిసిసి ప్రధాన కార్యదర్శులు షేక్ నవీన్, వినోద్ కుమార్, కురువ నరసింహులు, కె.సత్యనారాయణ గుప్త, పాల్గొన్నారు.

రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి

మొదటి పేజీ తరువాయి...

ఉంచామని కలెక్టర్ వివరించారు.. అనంతరం అబ్జర్వర్ల సమక్షంలో రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఎస్పి జి.కృష్ణకాంత్, పాణ్యం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు రిటర్నింగ్ అధికారి, భార్గవ్ తేజ, ఆదోని రిటర్నింగ్ అధికారి శివ్ నారాయణ్ శర్మ, కోడుమూరు రిటర్నింగ్ అధికారి శేషి రెడ్డి, పత్తికొండ రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి, ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి, మంత్రాలయం రిటర్నింగ్ అధికారి మురళి, ఆలూరు రిటర్నింగ్ అధికారి రాము నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఒ మధుసూదన్ రావు, జిల్లా ఖజానా శాఖ అధికారి రామచంద్రరావు, జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి దీప్తి, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రాఘవేంద్రుని సన్నిధిలో సుదీప్

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని కన్నడ, తెలుగు సినీ నటుడు సుదీప్ శనివారం సతీ సమేతంగా దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న ఆయనకు శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహమూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు స్వీకరించారు.

ఆశీస్సులు ఎవరికో..?

మొదటి పేజీ తరువాయి...

ఆయన సతీమణి కాటసాని జయమ్మ, కుమారుడు కాటసాని ఓబుల్ రెడ్డి, కోడలు కాటసాని మేధా శ్రీ రెడ్డి, కుమార్తె ప్రణీత రెడ్డిలు ప్రచారం నిర్వహిస్తున్నారు. టిడిపి అభ్యర్థి తరుపున ఆయన సతీమణి బిసి ఇందిరారెడ్డి, కుమార్తె మనోరమరెడ్డి, సోదరులు బిసి రాజారెడ్డి, బిసి రామనాథరెడ్డిలు ప్రచారం నిర్వహిస్తున్నారు. వైసిపి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత చేసిన అభివృద్ధిని ప్రచారం చేస్తూ తనకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. టిడిపి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ 2014- 19 తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ సైకిల్‌గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమ పథకాలు, తాను చేసిన అభివృద్ధి తనను గెలిపిస్తుందని కాటసాని రామిరెడ్డి భీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత, చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు, టిడిపి ప్రభుత్వ హయాంలో తాను చేసిన అభివృద్ధి పనులు గెలిపిస్తాయని బిసి జనార్దన్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో ఇరుపార్టీల అభ్యర్థులు కార్యకర్తలకు నాయకులకు దిశ నిర్దేశాలను చేస్తూ చేరికల పరంపరకు తెర లేపారు. దీంతో నియోజకవర్గంలో చేరికల సందడి పండుగ లాగా కొనసాగుతుంది. ప్రతిరోజు పార్టీలలో చేరే వారి సంఖ్య పెరుగుతుంది. కార్యకర్తను పార్టీలో చేర్చుకునే పనిలో ఇద్దరు అభ్యర్థులు బిజీగా ఉన్నారు. దీంతో నియోజకవర్గంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. వివిధ గ్రామాలలో వైసిపి నాయకులు టిడిపిలోనికి భారీ వలసలు పోతున్నారు. టిడిపి నుండి వైసిపిలోకి వలసలు పోతుండడంతో వారి ప్రభావం ఎంతవరకు ఉంటుందని నాయకులు అంచనాలు వేస్తున్నారు. ఇరు పార్టీల నాయకులు ఉదయం నుండి రాత్రి వరకు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటరు మహాశయుల ఆశీస్సులు ఎవరికీ దక్కుతాయో వేచి చూడవలసిందే. కాంగ్రెస్ పార్టీ బనగానపల్లె నియోజకవర్గ కన్వీనర్ కోవెలకుంట్లకు చెందిన గూటం పుల్లయ్య కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్నారు. రసాయనిక మందులు, సీడ్స్‌వ్యాపారి గూటంపుల్లయ్య కాంగ్రెస్ మేనిఫెస్టో పాంచ్‌న్యాయ్, పచ్చీస్ గ్యారంటీస్‌పై ప్రజలు ఆకర్షితులవుతున్నారని అంటున్నారు.

బీవీ గెలుపు కోసం టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయ నాగేశ్వరరెడ్డి రెడ్డి గెలుపు కోసం పట్టణంలోని 23వ వార్డులో టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శనివారం పట్టణ కమిటీ అధ్యక్షులు సుందరరాజు, వార్డు కమిటీ అధ్యక్షులు మహబూబ్ బాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టిడిపి మేనిఫెస్టోలో పెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. వార్డుల అభివృద్ధి జరగాలంటే, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలంటే టిడిపితోనే సాధ్యమని తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్లో టిడిపి ప్రభుత్వం రావడం ఎంతో అవసరమన్నారు. ఎమ్మెల్యేగా డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డిని గెలిపించాలని కోరారు. 21వ వార్డు కౌన్సిలర్ దయాసాగర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వైఎం కొండయ్య, పట్టణ ఉపాధ్యక్షులు ముల్లా కలీముల్లా, దేవేంద్ర, శిల్పి భాస్కర్, కటారి రాజేంద్ర, నాయకులు గాజుల సుధాకర్, నరసింహారావు, నాగేష్, అబ్దుల్లా, మూర్తి స్వామి, చంద్రశేఖర్, రంజిత్ నాయుడు, బుడగజంగం పెద్దయ్య, బి.అయ్యన్న, స్వామి, విశ్వనాథ్, బత్తిన సూరి, బుడగ జంగం సురేంద్ర, బి.చంద్ర, అగ్రహారం హరి, సి.రామలింగడు, ఆంజనేయులు, సి.వీరేష్, హనుమాపురం శీను గౌడ్, గొల్ల వీరేష్, కురువ భీమన్న, రఘు, హోటల్ వీరేష్, ఎం.గోపాల్, ఎం.గోవిందు, బి.సోమప్ప, గాజుల సోమేశ్వరరావు, సూర, సూర్యనారాయణ, బి.అయ్యన్న, వడ్డే రాముడు, వీరేష్, వి.రాము, లక్ష్మీదేవి, ఈరమ్మ, కౌసర్ భాను పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న మల్లికార్జున రెడ్డి

విజయానికి సైనికుడిలా పని చేయాలి

- జెసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ సురేంద్రరెడ్డి

ప్రజాశక్తి - ఆలూరు

నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి బుసినే విరుపాక్షి విజయానికి ప్రతి ఒక్కరూ సైనికునిలా పని చేయాలని ఆలూరు అసెంబ్లీ అబ్జర్వర్, జెసిఎస్ జిల్లా కో ఆర్డినేటర్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి, సీనియర్ నాయకులు మల్లికార్జున రెడ్డి, బుసినే చంద్రశేఖర్ కోరారు. శనివారం వైసిపి కార్యాలయంలో బూత్ కమిటీ మెంబర్లు, ఎంపిపిలు, సర్పంచులు, జెసిఎస్ మండల కన్వీనర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్రరెడ్డి, బి.చంద్రశేఖర్ మాట్లాడారు. గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని తెలిపారు. గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేసి ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షిని, ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యను గెలిపించాలని కోరారు. ఎంపిపి రంగమ్మ, మారయ్య, కమ్మరచేడు మల్లికార్జున రెడ్డి, తెర్నేకల్ సర్పంచి అరుణ్ కుమార్, వైసిపి మండల కన్వీనర్ ఈరన్న, కో కన్వీనర్ వీరేష్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No.64/2021

గుద్దేటి చంద్రమౌలి రెడ్డి ... వాది

V/S

D1 1) చాబోలి రమణయ్య @ S. రమణయ్య
S/o. బాల వెంకటయ్య, హిందూ,
బిజినెస్, వయస్సు 45 సం॥,
R/o H.No.2-3, తిప్పారెడ్డిపల్లె గ్రామం రుద్రవరం మండలం, నంద్యాల జిల్లా.
D4 2) పాపిరెడ్డిగారి లీలావతి,
D/o. Late పాపిరెడ్డిగారి రామకృష్ణారెడ్డి, హిందూ,
వయస్సు 26 సం॥, R/o. H.No. 1-5, ముత్తలూరు గ్రామం, రుద్రవరం మండలం, నంద్యాల జిల్లా.
... ప్రతివాదులు

ప్రతివాదులు D1, D4 దావా సమన్లు

పై నెంబరు దావాలో వాది పై నెంబరు గల ప్రాంసరీ నోటు బాకీ మొత్తం రాగోరి దావా దాఖలు చేసి చేసియున్నారు. కావున మీరు 30-04-2024 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 30-04-2024

N.K. వేణుగోపాల్,
హెచ్ .సి.వి. శేఖర్ బాబు
వాది పరం న్యాయవాదులు,
ఆళ్లగడ్డ, నంద్యాల జిల్లా.

దళితుల అభ్యున్నతికి టిడిపి కృషి : బిసి

- మద్దతుగా పలు గ్రామాల నుండి టిడిపిలోకి చేరికలు


మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరుతున్న దళితులు

ప్రజాశక్తి - బనగానపల్లె

దళితుల అభ్యున్నతికి కృషి చేసిన పార్టీ టిడిపి అని మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కొలిమిగుండ్ల మండలం అబ్దుల్లాపురం, కోరుమానుపల్లి గ్రామాలకు చెందిన దళితులు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. అంబటి జయలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో పావులయ్య, సుందరయ్య, యేసేబు, బాబు, యేసేబు, సెల్వరాజు, డేనియల్, కర్ణ, అశోక్, అభిజా, పుల్లయ్య, మద్దిలేటి, ప్రభాకర్, వెంకట రామయ్య, సుబ్బా రాయుడు తదితర 16 దళిత కుటుంబాలు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా బిసి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళితుల సంక్షేమ పథకాలను రద్దు చేసి, ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారని విమర్శించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిసికి మద్దతుగా భారీగా టిడిపిలో చేరికలు : మాజీ ఎమ్మెల్యే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డికి మద్దతుగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు భారీగా టిడిపిలో చేరారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కోయిలకుంట్ల పట్టణానికి చెందిన షేక్ నూర్ మహమ్మద్, కొగిల మునీంద్ర, కంభగిరి, తెలుగు తిరుపాల్, శేఖర్, సుఫీ మహమ్మద్, అక్బర్ బాషా, మహమ్మద్ రఫీ, కరీం, మాక్బుల్ బాషా, కంప్యూటర్ బాషా, శివ,వరప్రసాద్ సహా 20 కుటుంబాలు వైసీపీని వీడి బిసి జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. అలాగే కొలిమిగుండ్ల మండలం నాగిశెట్టి పల్లె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఇటిక్యాల ఓబుల్ రెడ్డి గారి బాలిరెడ్డి ఆధ్వర్యంలో 20 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరారు వీరికి మాజీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. కొరుమానపల్లె వైసీపీ నాయకులు సుంకర గోవర్ధన్, సుంకర చిన్న కొండయ్య, సుంకర గోవింద్ తదితర కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. అలాగే అవుకు పట్టణానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు.

ప్రజాగళం సభను విజయవంతం చేయండి

- టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎమ్మెల్యే బిటి.నాయుడు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు చేపట్టే 'ప్రజాగళం' సభను విజయవంతం చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బిటి.నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు ఉల్లిగయ్య కోరారు. శనివారం చంద్రబాబు పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆదివారం నిర్వహించే ప్రజాగళం సభకు చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. కౌతాళం, మంత్రాలయం, పెద్దకడబూరు, కోసిగి మండలా ల్లోని టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. టిడిపి నాయకులు సురేష్ నాయుడు, చెన్న బసప్ప, అడివప్ప గౌడ్, వెంకటపతి రాజు, కొట్రేష్ గౌడ్ పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటన

టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదివారం జిల్లాలోని మంత్రాలయం, కోడుమూరు నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నట్లు తిక్కారెడ్డి తెలిపారు. కౌతాళంలో, కోడుమూరు నియోజకవర్గం గూడూరులో 'ప్రజాగళం' సభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గూడూరులో రాత్రి బస చేస్తారని తెలిపారు.

అవుకులో ముమ్మరంగా చల్లా ప్రచారం

ఎస్సీ కాలనీలో ప్రచారం చేస్తున్న యువనేత చల్లా విగ్నేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి - అవుకు

బనగానపల్లె వైసిపి అభ్యర్థి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలను గెలిపించాలని కోరుతూ అవుకు పట్టణంలోనిఎస్సీ కాలనీ, ఈ బీసీ కాలనీ, బుడగ జంగాల కాలనీ, సెంట్ మేరీ స్కూల్ ఏరియా తదితర ప్రాంతాల్లో వైసిపి యువ నాయకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి శనివారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సంతోషంగా ఉండాలంటే వైసిపి మళ్ళీ అధికారంలోకి వచ్చి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి, వైసిపి నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీశైలంలో వైసిపిని వీడి టిడిపిలోకి వంద కుటుంబాలు

టిడిపిలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - ఆత్మకూరు

శ్రీశైలంలో అధికార వైసిపికి భారీ షాక్ తగిలింది. వైసిపికి చెందిన బెస్త కాలనీ వాసులు వెంకట శివుడు, రవి, వెంకటరమణ, చిన్న కృష్ణ, భూపాల్ తదితరుల ఆధ్వర్యంలో 40 కుటుంబాలు శనివారం నాడు శ్రీశైలం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. వీరికి బుడ్డా రాజశేఖర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అలాగే శ్రీశైలానికి చెందిన వైసిపి నాయకులు దాసరి మల్లికార్జున, బొగ్గుల మల్లి, వడ్డే ఈశ్వరయ్య తదితరులతో పాటు 60 కుటుంబాలు దుర్గ ఆధ్వర్యంలో బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. వీరికి బుడ్డా రాజశేఖర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పార్టీలో ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. శ్రీశైలంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషిని చేస్తానన్నారు. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యం అని బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన కార్యకర్తలను కోరారు.

నందికొట్కూరులో కాంగ్రెస్ ప్రచారం

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఆర్థర్, నాయకులు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 3, 24వ వార్డులలో ఇండియా వేదిక నేతలు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా నందికొట్కూరు ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోగురు ఆర్థర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు, కౌన్సిలర్ ఉండవల్లి ధర్మారెడ్డి, కాంగ్రెస్ అధికార ప్రతినిధి డి షరీఫ్, సిపిఎం నాయకులు పి. ఫకీర్ సాహెబ్ మాట్లాడారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఇండియా వేదిక కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద, మధ్యతరగతి ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. విభజన హామీలతోపాటు ప్రతి మహిళకు రూ లక్ష నగదును, రైతులకు రూ 2 లక్షలు రుణమాఫీ, పంటలకు గిట్టుబాటు ధరలు, ప్రతి సంవత్సరం 2, 20 లక్షలు మందికి ఉద్యోగ అవకాశాలు, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, రూ 4000 పెన్షన్లు, వికలాంగులకు రూ 6000 పెన్షన్లు అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి, వేయించి తోగురు ఆర్థర్, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి లక్ష్మీనరసింహ యాదవ్‌లను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియా వేదిక నాయకులు టి, గోపాలకృష్ణ, సి నాగన్న, ఎస్ వినాయ తుల్లా, ఫ్రాన్సిస్, గోకారి, మా బాష తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు :** కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఇండియా కూటమిని గెలిపించాలని నందికొ ట్కూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్థర్, సిపిఎం మండల కార్యదర్శి సామన్న ప్రజలను కోరారు. శనివారం మండలంలోని బానకచర్ల, బానుముక్కల, ఎర్ర గూడూరు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రుణమాఫీ గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యేగా ప్రతి ఒక్కరికి సేవ చేసుకున్నానని, అర్ధరాత్రి ఫోన్ చేసిన ఫోన్ తీసి మాట్లాడిన సంఘటనలు ఉన్నాయని, మళ్లీ గెలిపిస్తే లోకల్‌గా ఉండి అందరికీ అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముడియాల రమణారెడ్డి, బండ్లమూరి వెంకటేశ్వర్లు, రామ సుబ్బయ్య, శ్రీనివాసాచారి, షేక్షావలి, బండ్లమూరి రమేష్, మని రాజు, శ్రీనివాసులు నాయకులు పాల్గొన్నారు.

జన్మభూమి కమిటీల పేరుతో దోచుకున్నారు

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

ప్రజాశక్తి - నందవరం

టిడిపి మరోసారి అధికారంలోకి వస్తే జన్మభూమి కమిటీలతో ప్రజలను దోచుకు తింటారని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక తెలిపారు. శనివారం మాచాపురం, పూలచింత, కనకవీడు, పేట, మిట్టసోమాపురం గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ ప్రతి ఒక్కరికీ నేరుగా సంక్షేమ పథకాల డబ్బులను ఖాతాలకు జమ చేశారని తెలిపారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే రోడ్లు, డ్రెయినేజీలు, నీటి సమస్యను పరిష్కరించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యకు ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసి శాశ్వతంగా సమస్య లేకుండా చేస్తానని హామీఇచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైసిపి సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ, మండల అధ్యక్షులు బిఆర్.బసిరెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, శివారెడ్డి గౌడ్, విరుపాక్షి రెడ్డి, కె.పేట శ్రీనివాస్ రెడ్డి, కోటేశ్వర, నడిపి షేక్ సాహెబ్, నరసింహులు, గాలెన్న, వెంకట రాముడు పాల్గొన్నారు.

రోడ్ షోలో మాట్లాడుతున్న దృశ్యం

కార్యకర్తలకు అండగా ఉంటాం : కోట్ల

ప్రజాశక్తి - బేతంచర్ల

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటామని ఎవ్వరు భయపడాల్సిన అవసరం లేదని ఆయన కార్యకర్తలకు డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి భరోసా ఇచ్చారు. శనివారం నాడు బేతంచెర్ల పట్టణంలోని దుర్గా పేట, సిమెంట్ నగర్ గ్రామాలలో మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, మాజీ జడ్పిటిసి బుగ్గన ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగించారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ వైసిపి పాలన నుండి విముక్తి పొందాలంటే టిడిపి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎరుకల చెరువు శివ,బేతంచర్ల పట్టణ కార్యదర్శి షేక్షావలి చౌదరి, తిరుమలేష్ చౌదరి, రామవరం శివకుమార్, చంద్రశేఖర్ చౌదరి, మోహన్ గౌడ్, కోట్ల మధు కుమార్, మధు, బాలాజీ, మహిళలు పాల్గొన్నారు.

కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు

వీరభద్రగౌడ్‌కు మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి - దేవనకొండ

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్‌కు మద్దతుగా టిడిపి నాయకులు ప్రచారం నిర్వహించారు. శనివారం మండలంలోని పాలకుర్తి, లక్కందిన్నె, గుమ్మరాళ్ల, ఐరన్ బండ బి సెంటర్ గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. టిడిపి మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వీరభద్ర గౌడ్ కుమారుడు మల్లేష్ గౌడ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి తెర్నేకల్ వెంకప్ప, బిజెపి నాయకులు రవి మాట్లాడారు. సైకో జగన్ పోతేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, లేదంటే నాశనం అవుతుందని తెలిపారు. లక్కందిన్నె గ్రామంలో టిడిపి నాయకులు మద్దిలేటి ఆచారి, ఎల్లప్ప ఆధ్వర్యంలో 30 వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరాయి. మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, టిడిపి నాయకులు ఉచీరప్ప, బడిగింజల రంగన్న, మలకన్న, కప్పట్రాళ్ల మల్లికార్జున, రాజా సాబ్, సుభాన్, రాజశేఖర్ గౌడ్, రాజగోపాల్ గౌడ్, వీరాంజనేయులు, కుమ్మరి కృష్ణ, మల్లికార్జున రెడ్డి, వెలమకూరు సర్పంచి భాస్కర్, జనసేన నాయకులు జగదీష్, సరోజ పాల్గొన్నారు.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులుం

వైసిపితోనే సంక్షేమం,అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - బనగానపల్లె : వైసిపితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కాటసాని రాంరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ, కోడలు కాటసాని మేధా శ్రీరెడ్డిలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని నందవరం గ్రామంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు మే 13న జరిగే ఎన్నికల్లో ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ వారు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు, కులమతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని చెప్పారు.

20 కుటుంబాలు వైసీపీలో చేరిక : ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీకి చెందిన షేక్ హుస్సేన్ వలి, షేక్ చిన్న హుస్సేన్ వలి ,హుస్సేన్ పీరా, మహమ్మద్ షరీఫ్, సాదక్ హుస్సేన్ ,హసన్, రామకృష్ణ, వెంకటేశ్వరమ్మ, షేక్ సమీ ఉన్నిసా, రమేష్, నట్టల రమేష్, ఆశీర్వాదమ్మలు టిడిపిని వీడి ఎమ్మెల్యే సమక్షంలో వైసిపిలో చేరారు. వీరికి ఎమ్మెల్యే వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బూత్ కమిటీ కన్వీనర్ శ్రీనివాసులు, మధుసూదన్, సుధాకర్, పెద్దన్న, భరత్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాటసాని రాంరెడ్డి సమయంలో వైసీపీలో చేరుతున్న టిడిపి నాయకులు

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

నియోజకవర్గంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ జగనన్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని వందగల్లు, నేలకోసిగి, గౌడగల్లు, జుమ్మలదిన్నె, కోల్మాన్ పేట, దుద్ది, ముగలదొడ్డి, చిర్తనకల్లు, సాతనూరు కొట్టాల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ముందుగా శ్రీఆంజినేయ స్వామికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అంటేనే బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కులం, మతం, ప్రాంతం భేదం చూడకుండా సంక్షేమ పథకాలు అందించినట్లు చెప్పారు. నియోజకవర్గంలో బీసీలకు పెద్ద పీట వేసింది తమ ప్రభుత్వమని, బీసీలందరూ తమ వెంటే ఉన్నారని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ గెలిచేది వైసిపినేనని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి మండల ఇన్‌ఛార్జీ మురళీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ... వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డికి, ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సర్పంచులు కాలువ కురవంజమ్మ, పి.హను మంతమ్మ, శివమ్మ, గులిగేని జయరామ్, మండల అధ్యక్షులు లవకుశ ఈరన్న, మండల కన్వీనర్ బెట్టన్న గౌడ్, సహకార సంఘం అధ్యక్షులు నరసింహులు, శ్రీనివాస్ రెడ్డి, నేలకోసిగి లక్ష్మన్న, వందగల్లు లక్ష్మన్న, మాణిక్య రాజు, మహంతి స్వామి, జగదీష్ స్వామి, నాడిగేని నాగరాజు, మంగమ్మ, దుద్ది నాగేష్, రామలింగప్ప, పెద్ద హనుమంతు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బాలనాగిరెడ్డి

టిడిపికి బుద్ధి చెప్పండి : గంగుల

ప్రజాశక్తి - చాగలమర్రి

ఎన్నికల వేళ గ్రామాల్లోకి వచ్చి అసత్య ప్రచారం చేస్తున్న టిడిపికి ఓటుతో బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గ వైసిపి అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డిలు కోరారు. శనివారం చాగలమర్రి పట్టణంలోని పాతబస్టాండు, బత్తులవీధి, కోటగడ్డ వీధి, మైన్‌బజార్‌లో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గడప గడపకు తిరుగుతూ అభివృద్ధి సంక్షేమాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధి చేసిన నియోజకవర్గ వైసిపి అభ్యర్థి గంగుల బిజెంద్ర రెడ్డి (నాని), నంద్యాల పార్లమెంటరీ అభ్యర్థి పోచా బ్రహ్మానందారెడ్డిల ఫ్యాను గుర్తుకు ఓటు వేసి సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటేనే సంక్షేమ పథకాలు ఇంటికి వస్తాయన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి వీరభద్రుడు, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ బాబూలాల్,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి,వైసీపీ నాయకులు డాక్టర్ రమేష్ రెడ్డి,వైస్ ఎంపిపి రఫీ,ఉప సర్పంచ్ సోహెల్మం,డల కోఆప్షన్ సభ్యులు ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ, వైసీపీ అభ్యర్థులు

24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉంటా

వైసిపి కోడుమూరు అభ్యర్థి డాక్టర్ సతీష్

ప్రజాశక్తి-సి.బెళగల్

కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలం గుండ్రేవుల, యనగండ్ల గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించిన కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డిలకు గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భిమానులు ఘన స్వాగతం పలికారు. కుడా చైర్మన్ శ్రీ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మంచి జరిగిందని అన్నారు. జగనన్న అంటే మన నమ్మకం అని, జగనన్ననే మన భవిష్యత్తు అని అన్నారు.. గత టిడిపి ప్రభుత్వంలో పథకాలు లబ్ధిపొందాలంటే మధ్యవర్తులకు లంచాలు ఇచ్చేవారని,ఇప్పుడు అలాంటిది లేకుండా అర్హులైన లబ్దిదారులకు ఇంటికే నేరుగా పథకాలు వస్తున్నాయని అన్నారు.. జగనన్న పథకాలు ప్రతి ఇంటికి చేరాయని అన్నారు.. జగనన్న ప్రభుత్వంలో చిన్న, పెద్ద, కులం, మతం తేడా లేకుండా అందరికీ మంచి జరిగిందని అన్నారు.. అలాగే వైద్యం విషయంలో అర్ధరాత్రి అయినా తనను కలవవచ్చని, ప్రతి ఇంటికి నేనే డాక్టర్‌ను అవుతానని డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా జగనన్న నాయకత్వంలో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఏదైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే గెలిచిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు..మే13 జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యేగా ఆదిమూలపు సతీష్‌ను, ఎంపీగా బివై రామయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ సతీష్

టిడిపిలో చేరిన శ్రీరామ్ నగర్ యువత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు నగరంలోని 23వ వార్డు శ్రీరామ్ నగర్‌కు చెందిన యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. కర్నూలు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి టిజి భరత్ కార్యాలయంలో ఆయన్ను కలిసి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో టిజి భరత్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతామని యువకులు చెప్పారు. అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరారు. టిజి భరత్ వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిజి భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. చంద్రబాబు ,పవన్ కల్యాణ్ లాగే తాను కూడా ప్రజాసేవ కోసమే రాజకీయాల్లో ఉన్నట్లు చెప్పారు. యువత కదలివచ్చి తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. టిడిపి యువ నాయకుడు సాయి ఆధ్వర్యంలో యశ్వంత్, వీరేంద్ర, హరి, లక్ష్మణ్, కన్నా, హుసేన్, తదితరులు పార్టీలో చేరారు. జనసేన కర్నూలు ఇంచార్జి అర్షద్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో టిజి భరత్

ప్రజలకు గుదిబండగా వైసిపి ప్రభుత్వం : టిడిపి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రజలకు అండగా ఉండాల్సిన వైసీపీ ప్రభుత్వం గుదిబండగా మారిందని, నంద్యాలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ విమర్శించారు. శనివారం నంద్యాలలోని 11వ వార్డు చాంద్ బాడాలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 11వ వార్డు టిడిపి ఇంచార్జ్ కట్టెల అప్జల్ భాష, మాజీ కౌన్సిలర్ హనీఫ్ , తిరువీధి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్ఎండి ఫిరోజ్, నూర్ భాషా దూదేకుల సంఘం మాజీ చైర్మన్ డాక్టర్ బాబాన్‌లు ఇంటింటికి తిరిగి టిడిపికి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్ళిందని, రోడ్ల పరిస్థితి చెప్పనక్కర్లేదన్నారు. ఈ ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయ మన్నారు. నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్‌కి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరికి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మన్సూర్, తిరువీదు మణికంఠ, మదర్, మహబూబ్ బాషా, హుస్సేన్ బాషా, బుజ్జులు, జనసేన నాయకులు సుధాకర్, రవి, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

అడుగంటుతున్న తెలుగు గంగా నీరు

ప్రజాశక్తి - వెలుగోడు

వర్షాభావ పరిస్థితులు (2023-24 జూన్, జులై, ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో వర్షాలు తగ్గుముఖం) - అధికారుల నిర్లక్ష్యం - నీటి రాజకీయాలు వెరసి మొత్తం మీద వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో నీరు అడుగంటాయి. వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (విబిఆర్) పూర్తి నీటి సామర్థ్యం 16.95 టీఎంసీలు కాగా ప్రస్తుతం 818.338 అడుగుల వద్ద 1.077 (ఒక్క టిఎంసి 77 క్యూసెక్కులు) నీరు నిల్వ ఉంది. బానకచెర్ల క్రాస్ రెగ్యులేటర్ నుండి గాని, గాలేరు నది నుండి గాని (ఇన్ ఫ్లో) ఎటువంటి ప్రవాహం లేదు. అదేవిధంగా వన్ ఆర్ తూము - వన్ ఆర్ ఎల్ తూము నుండి, చెన్నై ప్రధాన కాలువ, స్పిల్ వే, గాలేరు నది, సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ నుండి ఎటువంటి ప్రవాహం (అవుట్ ఫ్లో) బయటికి పోవడం లేదు. విబిఆర్ నుండి నంద్యాల పట్టణ ప్రజలకు ఎటువంటి తాగునీటి సౌకర్యం కొరకు నీటిని అందించడం లేదు. రిజర్వాయర్లో నీరు 50 క్యూసెక్కులు ఆవిరవుతుందని తెలుగు గంగా ఇఇ సుబ్బరాయుడు తెలిపారు.

వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్

ఐదు టిఎంసిల నీరు జూన్ వరకు నిల్వ ఉంచాలి

- ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్

ప్రతి సంవత్సరం 5 టిఎంసిల నీరు జూన్ నెల వరకు నిల్వ ఉంచాలి. మార్చి, ఏప్రిల్, మే నెలలలో ఎండాకాలంలో వేస్తున్నటువంటి పసుపు, పత్తి, మొక్కజొన్న రైతులకు నీరు ఉపయోగపడతాయి. ప్రజా ప్రతినిధులు అధికారులు తాగునీరు - సాగునీరు అందించే విధంగా ఆలోచించాలి.

నీటి నిల్వ ఎంతో ప్రయోజనకరం

- ఆవాజ్ కమిటీ మహమ్మద్ రఫీ, వెలుగోడు.

వర్ష బాగా పరిస్థితులు ఎప్పుడు ఏ విధంగా ఉంటాయో అంచనా వేయలేం. ముందస్తు చర్యలలో భాగంగా నీటి నిల్వ ఉంచుకోవడం ప్రయోజనకరం. ప్రస్తుతం 2019 - 2024 మధ్యకాలంలో వర్షపాతం పరిస్థితులు అనుకూలంగానే ఉన్న తెలుగుగంగా లైనింగ్ పనుల పేరుతో రైతులు ఎండకారు (రబీ) పంటలు వేసుకోకూడదని అధికారులు నీటిని కిందికి విడుదల చేశారు. ఇకనైనా ఇటువంటి పరిస్థి తులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న పిడి

ఉపాధి కూలీలు పని వేళలు పాటించాలి

- డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్

ప్రజాశక్తి - చాగలమర్రి

ఎండ వేడిమిని దృష్టిలో పెట్టుకొని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేయుచున్న ఉపాధి హామీ కూలీలు పని వేళలు పాటించాలని ప్రాజెక్ట్ డైరెక్టరు రామచంద్రా రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మల్లె వేముల, గొట్లూరు గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో పనిచేయుచున్న ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 44 డిగ్రీల ఎండ వేడిమి ప్రస్తుతం ఉన్నందున ఉపాధి హామీ కూలీలు ఉదయం ఐదున్నర గంటలకు పనికి వచ్చి, 10 గంటలకు ఇంటికి వెళ్లాలని సూచించారు. చేసే పనుల్లో నాణ్యత లోపించకుండా చేయాలన్నారు. నాణ్యతతో పని చేస్తే చేసిన పనికి 300కు పైగా వేతనం వస్తుందన్నారు. పనులలో నాణ్యతగా చేయాలని సూచించారు. ఉపాధి పనులకు వచ్చే కూలీలు ఎండ వేడి కాకుండా కనీస అవసరాలను ఏర్పాట్లు చేయాలన్నారు. ఏపీవో నిర్మల,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న డోన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి

పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా : డిఎస్పి

ప్రజాశక్తి -ప్యాపిలి

రానున్న ఎన్నికలలో డోన్ సబ్ డివిజన్ లోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక నిఘాతోపాటు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే విధంగా చర్యలు చేపడుతున్నామని డోన్ డిఎస్పీ శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం ప్యాపిలి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లోని వార్షిక రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఇప్పటికే పరిశీలించామన్నారు. గ్రామాలల్లో శాంతిభద్రతలతో పాటు దొంగతనాల నియంత్రణ కోసం రాత్రిపూట పెట్రోలింగ్ నిర్వహిస్తున్నమన్నారు. అలాగే గ్రామాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు రాత్రి వేళలో కనిపించిన ఏ చిన్న సంఘటన జరిగినా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్యాపిలి సిఐ సుధాకర్ రెడ్డి,ప్యాపిలి ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి, జలదుర్గం యస్ఐ విజయ్ కుమార్, యస్.రాచర్ల యస్ఐ చంద్ర మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఈబిసి కాలనీవాసులు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - అవుకు

అవుకు పట్టణంలోని ఈబిసి కాలనీకి చెందిన వైసిపి నాయకులు శనివారం బిసి ఇందిరమ్మ, టిడిపి నాయకులు కాటసాని చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో శనివారం చేరారు. టిడిపి సీనియర్ నాయకులు ఐవి పక్కిరారెడ్డి, యువ నాయకులు కాట్రెడ్డి మల్లికార్జున్రెడ్డి, వంగల పరమేశ్వర్ రెడ్డిల సమక్షంలో ఈబీసీ కాలనీ వైసిపి నాయకులు, మహిళా నాయకురాలు తదితరులకు పార్టీ కండువాలను కప్పారు. పార్టీలో చేరిన మహిళలు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు విసుగు చెంది ఉన్నారని, టిడిపి అధికారంలోకి రావడం తథ్యమన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ బీసీ కాలనీవాసులను టిడిపిలోకి ఆహ్వనిస్తున్న టిడిపి నాయకులు

ప్రయివేటు ఆస్పత్రులకు అనుమతి తప్పనిసరి

- డిఎంహెచ్ఓ డాక్టర్ ఆర్ వెంకటరమణ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లాలోని ప్రయివేట్ ఆసుపత్రులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, అనుమతులు లేకుండా నిర్వహిస్తే అలాంటి వాటిపై చర్యలు తీసుకోవడంతోపాటు సీజ్ చేస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఆర్.వెంకటరమణ హెచ్చరించారు. శనివారం నంద్యాల పట్టణంలోని శ్రీసాయి మల్టీ స్పెషాలిటి ఆసుపత్రిని, సెవెన్ హిల్స్ ఆసుపత్రి, రాయలసీమ ఆర్థో ఆసుపత్రిని డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రులలో సౌకర్యాలు, ల్యాబ్, పరికరాలు వంటి వాటిని పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వద్ద నమోదు కాకుండా నడపబడుతున్న ప్రైవేట్ ఆసుపత్రిని తనిఖీ చేసి షోకాజ్ నోటీసులు ఇచ్చారు. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి నందు ఫైర్ ఎన్ఒసి, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం ఉండాల్సిన డాక్యుమెంట్స్ తప్పనిసరిగా ఆసుపత్రి నందు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వైద్య, ఆరోగ్య శాఖ వద్ద ఆసుపత్రులు రిజిస్టర్ కాకుండా నడపబడుతున్న ప్రైవేట్ ఆసుపత్రులు వెంటనే ప్రభుత్వ నిర్దేశిత రుసుం చెల్లించి తప్పకుండా నమోదు చేయించుకోవాలని, లేకుంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని డిఎంహెచ్ఓ హెచ్చరించారు.

ప్రయివేట్ ఆసుపత్రి ని తనిఖీ చేస్తున్న డి ఎం హెచ్ ఓ

వాహనం సీజ్

పట్టుబడిన మద్యం

భారీగా తెలంగాణ మద్యం పట్టివేత

ప్రజాశక్తి - కొత్తపల్లి

కొత్తపల్లి మండలంలో భారీగా తెలంగాణ మద్యం భారీగా పట్టుబడింది. ఎస్సై హరిప్రసాద్ తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని జీ వీరాపురం గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు తెలంగాణ రాష్ట్రంలోని అమలగిరి నుంచి కృష్ణానది మీదుగా కొత్తపల్లి మండలానికి తెలంగాణ మద్యాన్ని అక్రమంగా టాటా వాహనంలో శనివారం తరలిస్తుండడంతో అందిన సమాచారం మేరకు పోలీసులు బలపాల తిప్ప సంగమేశ్వరం పరిసర ప్రాంతంలో వ్యక్తులను, వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. 91 బాక్సులు ఉన్న మద్యం విలువ సుమారు రూ.5.60 లక్షలు ఉంటుందని తెలిపారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత జిల్లాలోనే భారీగా పట్టుబడ్డ తెలంగాణ మద్యం ఇదే. వ్యక్తులను, వాహనంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నేడు మంగంపల్లిలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - సంజామల

మండలంలోని మంగంపల్లి గ్రామంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరపున నేడు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు పెద్దిరెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. బిపి, షుగర్, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీ వ్యాధి, ఎముకలు కీళ్ల వ్యాధులు, కంటి జబ్బులు, చెవి, ముక్కు, గొంతు, చర్మ, దంతవ్యాధులకు సంబంధించి నిపుణులైన డాక్టర్లు వస్తారని, పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజలు, కోయిలకుంట్ల మండల ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు ఉచితంగా భోజన ఏర్పాటు చేసినట్లు దస్తగిరి రెడ్డి తెలిపారు.

పరిశుభ్రతకు చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి-డోన్

పట్టణంలోని పలు కాలనీలలో శానిటేషన్ పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని డోన్ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ యస్.ఐయరాం కోరారు. శనివారం ఒకటవ వార్డు నందు గాంధీనగర్,కెవిఎస్ కాలనీ సచివాలయానికి సంబంధించిన కాలనీలలో ఉదయం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పలు కాలనీలలో పర్యటించి శానిటేషన్ సెక్రటరీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శానిటేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ ఏఈ సురేష్,శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసిపి మానిఫెస్టోలో వికలాంగులకు అన్యాయం

డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్

ప్రజా శక్తి - నంద్యాల రూరల్

వైసిపి విడుదల చేసిన మానిఫెస్టోలో పెన్షన్ల పెంపు రూ. 3500 అని చెప్పారు కానీ, అందులో వికలాంగుల ఊసే లేదని, వికలాంగులకు సిఎం జగన్మోహన్ రెడ్డి పూర్తిగా అన్యాయం చేశారని డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎపి వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి విమర్శించారు. శనివారం నంద్యాల పట్టణంలోని డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదు సంవత్సరాల నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వికలాంగులు ఎన్నికల ముందు మానిఫెస్టోలో వికలాంగుల పెన్షన్ రూ. 6 వేలకు పెంచుతారని చాలా ఆశగా ఎదురు చూశారన్నారు. కానీ రూ. 500 పెంచుతున్నామని, అది కూడా 250 రూపాయల ప్రకారం రెండు విడతలుగా ఐదు సంవత్సరాలలో పెంచుతామని చెప్పి వికలాంగుల ఆశలపై నీళ్ల చల్లారని,పూర్తిగా అన్యాయం చేశారన్నారు. పక్క రాష్ట్రం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ రూ. 6,116లు ఇస్తున్నారని, ఏపిలో టిడిపి మానిఫెస్టోలో రూ. 6 వేలు, కాంగ్రెస్ పార్టీ కూడా రూ. 6 వేలు పెట్టిందని, వైసిపి మాత్రం వికలాం గులకు అన్యాయం చేసిందన్నారు. ఎన్నికలలో ఆ వికలాంగులతో సహా సామాజిక పెన్షన్దారులు కూడా వైసిపికి సత్తా ఏమిటో చూపిస్తారన్నారు. కార్యక్రమంలో గౌరవ సలహాదారులు నబి రసూల్, సభ్యులు ముస్తఫా, బాషా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి

దామగట్లలో గడపగడపకు..

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు నియోజకవర్గంలోని దామగట్ల గ్రామంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ధార సుధీర్ గడపగడపకు తిరుగుతూ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటువేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కేశవరెడ్డి, ఎంపిపి మురళీకృష్ణ రెడ్డి, ఎన్ వెంకటరెడ్డి,బైరెడ్డి శ్రీనివాసరెడ్డి,ఉప సర్పంచ్ ఏసు రత్నం, తిరుపాలు,జావిద్ మియ్య, సుదాకర్, ఏసన్న,బోయ శ్రీను,ఖాదర్ బాష, మన్సూర్,కలీల్,సూరి, వెంకటశివుడు,చాంద్ భాష,సలాంమియ్య,విద్యార్థి విభాగం జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు సురేష్ యాదవ్,మండల కన్వీనర్ రవికుమార్, జే సి ఎస్ మండలకన్వీనర్ ఓంకార్రెడ్డి, జే సి ఎస్ తాలుకా కన్వీనర్ అశోక్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ మహేశ్వరరెడ్డి, ఎంపిటిసిలు సురేష్,సురేష్ యాదవ్, నాగేశ్వరరావు, కట్టారవి, శేఖర్ రెడ్డి,బ్రహ్మంరెడ్డి,శేషన్న,అయ్యన్న, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి : డిఎస్పి

ప్రజాశక్తి - రుద్రవరం

మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆళ్లగడ్డ డిఎస్పి షర్ఫుద్దీన్ ప్రజలకు సూచించారు. శనివారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ విలేకరులతో మాట్లాడారు. అనంతరం రుద్రవరంలోని అమ్మవారి శాల 4 రోడ్ల కూడలిలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటివరకు 1700 వందల దాకా బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. 255 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. రూ 32 లక్షలు నగదును, 3 కిలోలకు పైగా వెండి ఆభరణాలను సీజ్ చేశామన్నారు. చెక్పోస్టు ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఎన్నికల రోజు ఉదయం సమయంలోనే తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో సిఐ చంద్రబాబు, ఎస్సై నిరంజన్ రెడ్డి, ఏఎస్ఐ బాలన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్పి

చిప్పగిరి కెజిబివిలో విచారణ

- కర్నూలు జిసిడిఒ సునీత, ఎంఇఒ-2 విజయ కుమారి

ప్రజాశక్తి - చిప్పగిరి

చిప్పగిరి కెజిబివి పాఠశాలలో జిల్లా అధికారులు విచారణ చేపట్టారు. పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులకు, ప్రిన్సిపల్‌కు మధ్య వివాదం పెరిగి మహిళా పాఠశాల కెజిబివి ఉపాధ్యాయురాలు భర్త, భార్యలను ముందుంచి స్కూల్ ముందు నిరసన ఎలా చేపడుతారని కర్నూలు జిసిడిఒ సునీత, కర్నూలు అర్బన్ ఎంఇఒ-2 విజయ్ కుమారి సిబ్బందిని నిలదీశారు. శనివారం చిప్పగిరి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో 18 మంది విద్యార్థినులను, ఉపాధ్యాయులను, ప్రిన్సిపల్‌ను, కెజిబివి సిబ్బందిని వేర్వేరుగా విచారించినట్లు జిసిడిఒ సునీత తెలిపారు.

సిబ్బందిని విచారిస్తున్న జిల్లా అధికారులు

ఈ సందర్భంగా సునీత మాట్లాడారు. ఎన్నో ఏళ్ల నుంచి ఉపాధ్యాయురాళ్లు బదిలీ కాకుండా స్థానికంగా ఉండటం ఒక కారణమని తెలిపారు. ఉపాధ్యాయులకు, ప్రిన్సిపల్‌కు సరిపోకపోవడం మరో కారణమని చెప్పారు. విద్యార్థుల చదువులు కుంటుపడడమే కాకుండా ఉత్తీర్ణతశాతం తగ్గిపోతుందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కెజిబివి పాఠశాలలో విచారణ చేపట్టినట్లు తెలిపారు. వాస్తవాలను నివేదిక రూపంలో కలెక్టర్‌కు పంపుతామని, కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హ్యూమన్ రైట్స్ సభ్యులు గోవిందరాజులు, శరణప్ప, వీరభద్రప్ప, కెజిబివి సిబ్బంది పాల్గొన్నారు.

దళిత ప్రిన్సిపల్‌కు ప్రాణహాని ఉంది

- ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర

చిప్పగిరి కెజిబివి కళాశాల దళిత ప్రిన్సిపల్‌కు అగ్రవర్ణాల ఉపాధ్యాయుల భర్తల నుంచి ప్రాణహాని ఉందని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర తెలిపారు. ప్రిన్సిపల్, సిబ్బందికి మధ్య గొడవ జరిగి, వారి భర్తలు వచ్చి మహిళల హాస్టల్‌లో లోపలికి ఎలా ప్రవేశించి నిరసన చేస్తారని జిసిడిఒ సునీతను ప్రశ్నించారు. ప్రిన్సిపల్‌కు ప్రాణహానీ జరిగితే ఇద్దరు ఉపాధ్యాయురాలు కారణమని పేర్కొన్నారు. విషయం కలెక్టర్‌కు, ఎస్పీకి ఫిర్యాదు చేస్తానన్నారు. విచారణ అధికారులు వాస్తవాలు పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న బీవీ

1న లబ్ధిదారులకు పింఛన్లు అందించండి

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మే 1న లబ్ధిదారులకు పింఛన్లు అందించాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి కోరారు. శనివారం బీవీ.జయనాగేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 1న వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, లబ్ధిదారులందరికీ సకాలంలో ఇంటి దగ్గరే పింఛన్లు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం 'అరాచక పాలన అంతం.. కూటమి పంతం - జగనాసుర రక్త చరిత్ర' అనే ఎన్‌డిఎ కూటమి ఛార్జీషీట్‌ను జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సురేష్, బిజెపి నాయకులతో కలిసి విడుదల చేశారు.

గౌస్ మహ్మద్‌ను సన్మానిస్తున్న మైనార్టీ నాయకులు

సీనియర్ జర్నలిస్టుకు సన్మానం

ప్రజాశక్తి - ఆదోని

సీనియర్ జర్నలిస్టు మహ్మద్ గౌస్ హజ్ యాత్రకు బయల్దేరుతున్న సందర్భంగా ఆదోనిలోని కెకెబి ఫంక్షన్ హాలులో శనివారం సన్మానం చేశారు. మహ్మద్ గౌస్ కుటుంబ సభ్యులు యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకుని క్షేమంగా తిరిగి రావాలని వైసిపి మైనార్టీ నాయకులు అప్సర్ బాషా, గుల్‌ఫరోష్ షఫీ, ఖలీల్ సాబ్, సుబ్బు, జర్నలిస్టులు మునెప్ప, హుస్సేన్, సిరాజ్ అహ్మద్, గౌస్, జాకీర్ ఆకాంక్షించారు.

దుష్ట పాలనకు చరమగీతం పాడండి

- టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - చిప్పగిరి

రాష్ట్రంలో జగన్ దుష్ట పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని, ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు, టిడిపి ఆలూరు, పత్తికొండ ఎన్నికల ఇన్‌ఛార్జీ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం చిప్పగిరిలో ఎంపిటిసి ఎల్లంకి రజిని స్వగృహంలో మండల క్లస్టర్, మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు, కన్వీనర్ లాయర్ షేక్షావలీ ఆధ్వర్యంలో టిడిపి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో వందకు వంద శాతం టిడిపి జెండాను ఎగురవేస్తామన్నారు. తుగ్లక్, సైకో పాలనను తరిమేయడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పర్యటించి నాయకులందరినీ సమన్వయం చేసుకుని ముందుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో 150కి పైగా అసెంబ్లీ స్థానాలు, 22 ఎంపీ స్థానాలను గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. సైకో పాలన వచ్చినప్పటి నుంచి ఏ గ్రామంలో కూడా అభివృద్ధి అనే మాట మరిచిపోయారన్నారు. మళ్లీ మాయమాటలు చెబుతూ మోసపూరిత వాగ్దానాలు చేస్తూ ప్రజలను ఏమార్చేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు. పేదలకు మహిళలకు సూపర్ సిక్స్ పథకాలను అందించి ఆదుకుంటామన్నారు. సర్పంచులు పురుషోత్తం, సుశీలమ్మ, మాజీ వైస్ ఎంపిపి వెంకటేశులు, మాజీ కన్వీనర్ భీమప్ప, తెలుగు యువత జిల్లా మాజీ అధ్యక్షులు రవి యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు తిమ్మయ్య, నాగరాజు, మాజీ ఎంపిటిసి నరసింహులు, కరి గోవిందు, మహేష్, సురేష్, పులికొండ, జనార్దన స్వామి, బోగేష్, రామాంజిని పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

వైసిపిలో చేరుతున్న చిన్ననేలటూరు ఎంపిటిసి

ఆదోని అభివృద్ధికి కృషి

- ఇండియా వేదిక అభ్యర్థి రమేష్ యాదవ్

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని అన్ని విధాలుగా వెనుకబడి ఉందని, తాను ఎమ్మెల్యేగా గెలిస్తే అభివృద్ధి బాటలో నడిపిస్తామని ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రమేష్ యాదవ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు. సిపిఎం, సిపిఐ నాయకుల సలహాలు, సూచనలను తీసుకొని ప్రచారాన్ని ముమ్మరం చేస్తామన్నారు. నియో జకవర్గంలో స్థానికుడైన తనను ప్రజలు కచ్చితంగా ఆశీర్వదిస్తారని తెలిపారు. ఎన్‌డిఎ అభ్యర్థి డాక్టర్ పార్థసారథి ఎక్కడి నుంచో వచ్చి 'బీసీని' అంటూ ప్రగల్భాలు పలుకుతూ కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. ఇన్నేళ్లు ఎక్కడున్నారో ఆదోని ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. 'ఒక్క ఛాన్స్' పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ ఆదోని అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఎలాంటి నిధులూ ఇవ్వలేదన్నారు. ఆదోనిని అభివృద్ధి చేసేందుకు అన్ని అవకాశాలు ఉన్నా ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి నిర్లక్ష్యం చేసి మళ్లీ ఓట్లు అడగడం సబబు కాదన్నారు. సామాజిక సేవతో పాటు తమ నర్సింగ్ హోమ్ ద్వారా తక్కువ ఖర్చులకే వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు విభజన హామీల అమలుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

భారీగా కర్ణాటక మద్యం స్వాధీనం

- మద్యం, వాహనం సీజ్ - ఒకరు రిమాండ్

ప్రజాశక్తి - ఆలూరు

ఆలూరు సెబ్ పరిధిలోని ఆస్పరి మండలం యాటకల్లు గ్రామం నుంచి తురువగల్లు గ్రామానికి కర్ణాటక మద్యాన్ని తరలిస్తుండగా దాడులు నిర్వహించి పట్టుకున్నట్లు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వినోద్ కుమార్, సెబ్ సిఐ సోమశేఖర్ తెలిపారు. శనివారం వారు మాట్లాడారు. డిటిఎఫ్ ఇన్‌స్పెక్టర్ నరసనాయుడు, బిఎంపిపి ఎమ్మిగనూరు సిబ్బందికి వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. కర్ణాటకకు చెందిన రూ.4.83 లక్షల విలువ గల టెట్రా 90 ఎంఎల్ టెట్రా ప్యాకెట్లు, మద్యం 80 బాక్సులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. బొలెరో వాహనాన్ని సీజ్ చేసి, మంజునాథ అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. డ్రైవర్ తౌసిఫ్-ఎ-సమాద్ పరారీలో ఉన్నాడని చెప్పారు. అతని పట్టుకోవడానికి రెండు బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్ఐ వీరాస్వామి, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రాముడు, రాముడు, ఈసీలు షేక్ షా వలి, నాగరాజు, బషీర్, కరుణాకర్ పాల్గొన్నారు.

మద్యాన్ని చూపుతున్న పోలీసులు

జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

- వైసిపి అభ్యర్థి బుట్టా రేణుక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక తెలిపారు. శనివారం ఎమ్మిగనూరులోని వైసిపి కార్యాలయంలో బుట్టా రేణుక, బుట్టా శివ నీలకంఠ సమక్షంలో గోనెగండ్ల మండల కో ఆప్షన్ సభ్యులు డిఎంఎస్.రవూఫ్ ఆధ్వర్యంలో గోనెగండ్ల మండలం చిన్ననేలటూరు టిడిపి ఎంపిటిసి భక్తుల ఈరమ్మ, భక్తుల పరమేష్, గొల్ల గోపాల్, గొల్ల వెంకటేష్, పి.మునిస్వామి, రాముడు, సుమారు 80 మంది టిడిపిని వీడి వైసిపిలో చేరారు. బుట్టా రేణుక వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే బుట్టా రేణుక, బుట్టా శివ నీలకంఠ సమక్షంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్ రెడ్డి, నందవరం మండల అధ్యక్షులు శివారెడ్డి ఆధ్వర్యం లో నందవరం మండలం కనకవీడు గ్రామానికి చెందిన పెద్ద ఈరన్న, సారాయి పెద్ద ఈరన్న, సారాయి చిన్న ఈరన్న, జగన్నాథ్, మల్లికార్జున, వడ్డే ఈరన్న, వడ్డే వీరేశ్, వడ్డే శేఖర్, వడ్డే రంగన్న, మాల లక్ష్మన్న, మాల నాగరాజు, బుడ్డ తిమ్మప్ప, బోయ రఘు, సుమారు 300 మంది వైసిపిలో చేరారు.

బుట్టా రేణుక కోడలు ప్రచారం

పట్టణంలోని 18వ వార్డులో సోమేష్ ఆధ్వర్యంలో, 24వ వార్డులో కౌన్సిలర్ రామాంజినమ్మ, వార్డు ఇన్‌ఛార్జీ బజారి ఆధ్వర్యంలో బుట్టా రేణుక కోడలు బుట్టా సాహితీ ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా బుట్టా రేణుకకు, ఎంపీ అభ్యర్థిగా బివై.రామయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

మరోసారి బాలనాగిరెడ్డికి అవకాశం ఇవ్వండి

- టిటిడి పాలకమండలి సభ్యులు సీతారామిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం : రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వాలని టిటిడి పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి కోరారు. శనివారం స్థానిక రామచంద్ర నగర్‌లో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బాలనాగిరెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉదయం సర్పంచి తెల్లబండ్ల భీమయ్య నేతృత్వంలో లాడ్జింగ్ ఏరియాలో ప్రచారం చేపట్టారు. వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, సచివాలయ కో కన్వీనర్ విజెసి.రాఘవేంద్ర ఆచారి, ఉప సర్పంచి హోటల్ పరమేష్, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న సీతారామిరెడ్డి

ప్రచారం నిర్వహిస్తున్న ప్రదీప్ రెడ్డి

జనం మెచ్చిన పాలన : వైసిపి రాష్ట్ర యువ నాయకులు ప్రదీప్ రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం : జగన్ పాలన జనం మెచ్చిన పాలన అని వైసిపి రాష్ట్ర యువ నాయకులు వై.ప్రదీప్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని ఉపరహాల్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. జనం మెచ్చిన పాలన కొనసాగాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని, వై.బాల నాగిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. దొడ్డ కృష్ణంరాజు, మహేందర్ రెడ్డి, ఏకం రెడ్డి, ఎంపిపి అమ్రేష్, రామన్న గౌడ్, భీమన్న గౌడ్, విజయ్ కుమార్, పెద్ద లింగన్న, రామ్ గోవిందప్ప, సుబ్బరాజు, రాఘవేంద్ర రెడ్డి, సోమిరెడ్డి, అనిల్, శివరాం పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని భరత్ నగర్‌కు చెందిన కె.పార్వతి శనివారం నుంచి కనిపించడం లేదని కుటుంబీకులు తెలిపారు. మహిళ ఆచూకీ కోసం సోషల్ మీడియా ద్వారా సహకరించాలని కోరారు. ఆచూకీ తెలిసిన వారు 8247397774 నెంబరుకు సమాచారం అందించాలని కోరారు. టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశామని వివరించారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఇస్రో శాస్త్రవేత్త జయేంద్ర బుసిరెడ్డి

పరిశోధన వైపు అడుగులు పడాలి

జి.పుల్లయ్య కాలేజీకి ఇస్రో శాస్త్రవేత్త

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నగర శివారులలోని జి. పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ జయేంద్ర బుసిరెడ్డితో ముఖాముఖి కార్యక్రమం శనివారం నిర్వహించారు. సిఎఐ డిపార్టుమెంట్ విద్యార్థులతో జయేంద్ర బుసిరెడ్డి తన అనుభవాలని, విజ్ఞానాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. ఇస్రోలో రాణించాలంటే కావాల్సిన స్కిల్స్‌ను వివరించారు. అదేవిధంగా చంద్రయాన్ 3 కోసం ఇస్రో పాటుపడిన అనుభవాలని విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇస్రో శాస్త్రవేత్తలు దేశానికి గర్వకారణం అని మన దేశ అభివృద్ధిలో ఇస్రో శాస్త్రవేత్తల ది సింహభాగమన్నారు. విద్యార్థులు కూడా ఇస్రోలో శాస్త్రవేత్తలుగా చోటు దక్కించుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తర్వాతకీ స్పీకర్ జయేంద్ర బుసిరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ఇస్రోలో శాస్త్రవేత్తగా మీరు మిమ్మల్ని చూసుకోవాలంటే ఈరోజు నుంచి పరిశోధనల వైపు అడుగులు వేయాలని విద్యార్థులను కోరారు. డాక్టర్ ఎస్. సుమన్ ప్రకాష్, విభాగాధిపతి సిఎఐ ఆధ్వర్యంలో నిర్వమించారు. డీన్ అడ్మిన్ డాక్టర్ ఎం.గిరిధర్ కుమార్, విద్యార్థులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎపి సెట్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

విశ్వవిద్యాలయాలతో పాటు డిగ్రీ కళాశాల అధ్యాపకుల అర్హత పరీక్ష ఆదివారం నాడు నిర్వహిస్తున్నట్లు పరీక్షల కన్వీనర్ ఎన్‌టికె నాయక్ శనివారం ప్రకటనలో వెల్లడించారు. కర్నూలు నగరంలోని తొమ్మిది పరీక్ష కేంద్రాల్లో దాదాపుగా 3883 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఉదయం 9:30 గంటలకల్లా పరీక్షకు కేంద్రానికి అభ్యర్థులు చేరుకోవాలని ఆయన సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

బిఇడి సెకండ్ సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ యూనివర్సిటీ పరిధిలోని బిఇడి 2023 విద్యార్థి సంవత్సరానికి సంబంధించిన రెండవ సెమిస్టర్ ఫలితాలను శనివారం వైస్‌ఛాన్సలర్ సుధీర్ ప్రేమ్ కుమార్ విడుదల చేశారు. ఈ పరీక్షకు 2828 మంది విద్యార్థులకుగాను 2591 మంది విద్యార్థులు పాసయ్యారు. సప్లమెంటరీ పరీక్షకు 528 మంది విద్యార్థులకు గాను 440 మంది విద్యార్థులు పాసయ్యారు.

ఎమ్మెల్యే కోడలు ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-తుగ్గలి

మండలం పరిధిలోని బొంది మడుగుల, లింగినేని దొడ్డి, నునుసరాళ్ల, నల్లగొండ తదితర గ్రామాలలో శనివారం పత్తికొండ వైసిపి అభ్యర్థి కంగాటి శ్రీదేవి కోడలు రమ్యరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే వైసిపిని గెలిపించాలన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే ప్రభుత్వం వైసిపి అని అన్నారు. టిడిపికి తగిన బుద్ధి చెప్పి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జగన్నాథ్ రెడ్డి, నగేష్ యాదవ్, మధు యాదవ్, గోపాల్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ముని రెడ్డి, ఎంపిటిసి జల్లా సుంకన్న, రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నల్లగుండ్ల అశోక్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బరిలో నిలిచేదెందరు?

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల పరిశీలన పూర్తయింది. ఉపసంహరణకు ఈ నెల 29 వరకూ గడువు ఉండటంతో ఎవరెవరు ఉపసంహరించుకుంటారు? బరిలో ఎంత మంది నిలుస్తారు? అన్న ఉత్కంఠ నెలకొంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 403 మంది నామినేషన్లు దాఖలు చేయగా వాటిలో 315 మంది నామినేషన్లను ఆమోదించారు. 88 మంది నామినేషన్లు వివిధ కారణాలతో తిరస్కరణకు గురయ్యాయి. కర్నూలు జిల్లాలో మొత్తం 191 మంది నామినేషన్ దాఖలు చేయగా వాటిలో 141 మంది నామినేషన్లు ఆమోదించారు. 50 మంది నామినేషన్లు తిరస్కరించారు. కర్నూలు పార్లమెంట్‌కు 27 మంది నామినేషన్ దాఖలు చేయగా 20 మంది నామినేషన్లు ఆమోదం పొందగా ఏడుగురి నామినేషన్లను తిరస్కరించారు. కర్నూలు జిల్లాలో అసెంబ్లీలకు సంబంధించి మొత్తం 164 మంది నామినేషన్ దాఖలు చేయగా 121 మంది నామినేషన్లను ఆమోదించారు. 43 మంది నామినేషన్లు తిరస్కరించారు. నంద్యాల జిల్లాకు సంబంధించి మొత్తం 212 నామినేషన్లు రాగా 174 నామినేషన్లను ఆమోదించారు. 38 నామినేషన్లను తిరస్కరించారు. నంద్యాల పార్లమెంట్‌కు 40 నామినేషన్లు రాగా 35 నామినేషన్లు ఆమోదం పొందాయి. 5 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. మొత్తం అసెంబ్లీలకు 172 నామినేషన్లు రాగా 139 మంది నామినేషన్లు ఆమోదం పొందాయి. 33 మంది నామినేషన్లను తిరస్కరించారు.

జోరుగా సిపిఎం ప్రచారం : పాణ్యం నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థి డి.గౌస్ దేశాయ్ ప్రచారం జోరుగా సాగుతోంది. కల్లూరు అర్బన్‌లోని వార్డులతో పాటు కల్లూరు, ఓర్వకల్లు, పాణ్యం, గడివేముల మండలాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. కల్లూరు అర్బన్ పరిధిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. పెరిగిన జనాభాకు అనుగుణంగా రెండో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మించాలని ప్రచారంలో డిమాండ్ చేస్తున్నారు. 2, 3 విడతల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు 20 వేల మంది ఉన్నారు. వారికి వసతులు కల్పించాలని, డబ్బులు కట్టిన టిడ్కో లబ్ధిదారులకు ఇళ్లు స్వాధీనం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కర్నూలు నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం వై.జంక్షన్ నుంచి నంద్యాల చెక్‌పోస్టు వరకు ఫ్లై ఓవర్ నిర్మించాలని కోరుతున్నారు. హంద్రీ, వక్కెర వాగు, సుద్దవాగు నీరు వర్షం వస్తే ఇళ్లలోకి వస్తున్నాయి. వాటికి కరకట్టలు నిర్మించాలని, హంద్రీకి ఇరువైపులా రోడ్లు నిర్మిస్తే ట్రాఫిక్ మళ్లించడానికి ఉపయోగపడుతుందని ప్రచారంలో చెబుతున్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో ఫార్మా, సిమెంట్, స్టీల్ పరిశ్రమలు వచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని చెబుతున్నారు. హంద్రీనీవా ద్వారా చెరువులకు నీరందించాలని, హంద్రీనీవాను వెడల్పు చేసి సాగునీరు అందించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని, సోలార్ ప్లాంట్, ఎపిఐఐసి కోసం భూములిచ్చిన వారికి నష్టపరిహారం రాలేదు. ఆ పరిహారం కోసం కృషి చేస్తామని చెబుతున్నారు.



యువతను నట్టేట ముంచిన సైకో సిఎం : మాజీ ఎమ్మెల్యే బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె

రాష్ట్రంలోని యువతను సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నట్టేట ముంచారని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి విమర్శించారు. శనివారం పట్టణంలోని వేణుగోపాల్ తోట, నాలుగు స్థంబాల గుడి ఏరియా, కరణం మోదిన్ కాలనీలలో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే ఒకటవ తేదీన పెన్షన్ దారులందరికీ ఇంటి వద్దనే పెన్షన్ అందచేయాలని, జగన్ రెడ్డి కుట్రపూరతంగా ఇంటి వద్దనే అందజేయకుండా రాజకీయ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. టిడిపి అధికారంలోకి రాగానే ఇంటి వద్దకే నెలకు రూ. 4 వేల పెన్షన్, పెంచిన పెన్షన్ ఏప్రిల్ నెల నుండే వస్తుందని తెలిపారు. గడిచిన ఐదు ఏళ్ళల్లో ఆంధ్రప్రదేశ్‌కు పరిశ్రమలు రావాలంటేనే బయపడేటట్టు చేశారన్నారు. నవ్యాధ్రప్రదేశ్‌ని చంద్రబాబు పరిశ్రమల ఆంధ్రప్రదేశ్‌గా ధృడ సంకల్పంతో తీర్చిదిద్దితే, జగన్ రెడ్డి మాత్రం నిరుద్యోగ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దారని, ఈ ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. యువత ఉద్యోగాలు లేక అవస్థలు పడుతున్నారని, వైసిపి ప్రభుత్వం ఉపాధి కల్పించడంలో విఫలం అయిందని విమర్శించారు. అమ్మ ఒడి–నాన్న బుడ్డి పథకం కింద ప్రజలను లూటీ చేస్తున్న అసమర్ధ ప్రభుత్వం ఈ జగన్ ప్రభుత్వమని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో వైసిపిని ఇంటికి సాగనంపి టిడిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు బొబ్బల గోపాల్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణా నాయక్ ,పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, పట్టణ అధ్యక్షులు ఖాసిం బాబు, వార్డు మెంబర్లు లాయర్ నాగేంద్ర రెడ్డి, టిప్ టాప్ కలాం, రజాక్, నాయకులు రాయలసీమ సలాం, రఫీ, ఎర్రబోలు పవన్ కుమార్ రెడ్డి, ఖాదర్ బాషా, సయ్యద్ హుస్సేన్, హమ్మద్ హుస్సేన్, కొంగని పవన్ కుమార్ యాదవ్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బనగానపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న బిసి జనార్ధన్‌రెడ్డి, విక్టరీ గుర్తుచూపుతున్న వృద్ధమహిళ

ఎన్‌డిఎ కూటమి కుళ్లు రాజకీయాలు

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి

ప్రజాశక్తి - హోళగుంద

ఎల్లార్తి ఇంటింటి ప్రచారంలో వైసిపి అభ్యర్థి విరుపాక్షి

ఎన్‌డిఎ అభ్యర్థులు కుళ్లు రాజకీయాలతో ముందుకు వస్తున్నారని, వైసిపి అభ్యర్థులుగా తాము ఒంటరిగా వస్తున్నామని, ఆశీర్వదించాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరుపాక్షి కోరారు. శనివారం మండలంలోని ఎల్లార్తి గ్రామంలో వైసిపి అభ్యర్థి విరుపాక్షి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికారం కోసమే పొత్తులతో టిడిపి కూటమి నానా జాతి సమితి ఒకవైపు, మంచి చేసిన తాము ఒక వైపు ఉన్నామని తెలిపారు. కూటమి అభ్యర్థులకు ఎంత మంది మద్దతు ఇచ్చినా తమకు నష్టం లేదని చెప్పారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా బివై.రామయ్య ఓటు వేయాలని కోరారు. వైసిపి సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచి వైకుంఠం, అశోక్ రెడ్డి, రంగస్వామి, నూరి, రవి, శేషి, శేషు, ఆనంద్, పురుషోత్తం, మియా, వీరేష్, రామ, నిజాం, షేక్షావలీ, సయ్యద్ పాల్గొన్నారు.

రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలను ప్రతిఘటించండి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు

రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి, టిడిపి, జనసేన, వైసిపి పార్టీలను ప్రతిఘటించాలని కర్నూలు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్, కోడుమూరు కాంగ్రెస్ అభ్యర్థి మురళీకృష్ణ పేర్కొన్నారు. శనివారం సి.బెళగల్ మండలం లోని పలు గ్రామాల్లో అభ్యర్థులు విస్తృతంగా పర్య టించారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ సిపిఎం, సిపిఐ, శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా , విభజన హామీలు అమలు చేయడంలో బిజెపి వైఫల్యం చెందిందన్నారు. బిజెపిపై ఒత్తిడి తేవడంలో ఐసిపి, టిడిపి విఫలమయ్యాయని అన్నారు. మరోసారి మోసం చేసేందుకు ప్రజల ముందుకు వచ్చాయని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు విభజన హామీల అమలుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఇండియాబ్లాక్ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

పాణ్యం సిపిఎం అభ్యర్థిని గెలిపించండి

- సీనియర్ నాయకులు ఎ.రాజశేఖర్

ప్రజాశక్తి - పాణ్యం

ఉపాధి కూలీలనుద్దేశించి మాట్లాడుతున్న ఎ.రాజశేఖర్

పాణ్యం సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి గౌస్ దేశాయ్ సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుకు, ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్ హస్తం గుర్తుకు ఓట్లు వేసి, వేయించి గెలిపించాలని కోరుతూ సిపిఎం నాయకులు ఓటర్లను కోరారు. శనివారం పాణ్యం మండలం తమ్మరాజుపల్లెలో ఉపాధి కూలీలతో నిర్వహించిన సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎ.రాజశేఖర్, వై.ఎల్లయ్య, జిల్లా నాయకులు వై.వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు మాట్లాడారు. ఒకవైపు నిత్యవసరాల వస్తువుల ధరలు పెరిగిపోతున్నా ఉపాధి కూలీల రేట్లు మాత్రం పెరగడం లేదన్నారు. ఎండాకాలంలో అదనపు కూలి ఇవ్వాలని, రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని, భూమి లేని వ్యవసాయ కూలీలకు ప్రభుత్వ భూములు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పేదలు, ఉపాధి కూలీల సమస్యలు ఏ రోజు పట్టించుకోని వైసిపి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిని, టిడిపి అభ్యర్థి గౌరు చరితను ఓడించాలని, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న, సిపిఐ, కాంగ్రెస్ పార్టీలు బలపరుస్తున్న సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్‌ని గెలిపించాలని ఉపాధి కూలీలను కోరారు. అనంతరం పాణ్యం మండల కేంద్రంలోని ఎస్ఆర్‌బిసి కాలనీలో, కొణిదేడు గ్రామాల్లో ప్రజానాట్య మండలి బృందం ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రైతు సంఘం జిల్లా నాయకులు ఎ.సురేష్ ఒ.ప్రసాద్, మధు, వెంకటరమణ, సుబ్బరాయుడు, రాజబాబు, సుధాకర్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.